ప్రేమకుమార్ ఎమ్. ఎ. ఫస్టియర్ చదువుతున్నాడు. అటుగాడు ఎ-1 ఆఫీసర్‌గారి ఏకైక గారాలు పుత్రరత్నాన్ని, ఉమెన్స్ కాలేజీలో బి. ఎ. సెకండియర్ చదువుతున్న జలజాదేవిని చూడటం, చూసిన వెంటనే ప్రేమించడం జరిగింది. కాని, ఆ కొంటెరాయి పిల్ల ప్రేమ పొందడానికి ప్రేమకుమార్ పడిన పాట్లు ఇవి కథలు:

### మొదటిది

జలజ ఇంటిలోని చిన్న పిల్లల్ని మంచి చేసుకుని తద్వారా ఆమె ప్రేమ సంపాదించాలని ప్రేమికుల ప్రాథమిక సూత్రప్రకారం ఒక రోజు సాయంకాలం ఆమె ఇంటి ముందు కాలుగాలిన పిల్లిలా తచ్చాడసాగాడు. వీధి గుమ్మం దగ్గర నించున్న బొద్దుపాటి తెల్లని ఐదారు సంవత్సరాల ముద్దు పాపాయిని చూడగానే అతనికి ప్రాణం లేచి వచ్చింది. ఆ పాపాయిలో జలజ పోలికలు కనబడగానే అతనికి హుషారొచ్చింది. వెంటనే ఆ పాపకి స్వీట్స్ ఇచ్చి మంచి చేసుకుని, "మీ అక్కయ్యను ఒకసారి పిలువు, పాపా" అన్నాడు. అంతే. ఆ పాప కెవ్వున కేక పెట్టింది: "అక్కయ్యా! నీ కోసం ఎవరో వచ్చారే!"

"ఎవరే?" అనే పెద్ద గావుకేక ఇంట్లోంచి వెలువడింది. రోడ్డు పక్కనున్న చెట్లమీది కాకులు ఎగిరిపోయాయి. ఒక సుదీర్ఘ లంబోదర శరీరురాలు వీధి గుమ్మం దగ్గరికి వచ్చి ఆగింది.

"నిన్ను పిలుస్తున్నాడు ఓ అబ్బాయీ" అంది గోముగా పాప, స్వీట్ చప్పరిస్తూ.

"ఎవరే?" వీధి గుమ్మం దాటేక రోడ్డుమీదికి దృష్టి సారించిందా లంబోదరి.

అంతే. ఆమె చూపులు, ఆకారం, కేకలు విన్నాకా, చూశాకా ప్రేమకుమార్ అరచేతితో గుండెని బంధించి తల వంచుకుని ముందుకు సాగాడు.

"అమ్మాయ్! ఎవరో రౌడీవెధవ నన్ను అల్లరి పెట్టాలని చూస్తున్నాడు" అని ఇంకో కేక పెట్టింది.

పరుగు లంకించుకున్నాడు ప్రేమకుమార్. సందు మలుపు తిరిగిన తరవాత ఆగి తాపీగా అనుకున్నాడు: 'ఆ ఇంట్లో చాలా పోర్షన్స్ ఉన్నాయి.'

### రెండవది

అతివలని వర్ణిస్తే అతి సులభంగా ప్రేమలో పడతారని ఒక రోజు దారి కాచి, జలజను అనుసరించసాగాడు ప్రేమకుమార్. ధైర్యం చేసి ఆమె పక్కగా వచ్చి, "గుడ్‌మార్నింగ్, మేడమ్" అని అన్నాడు.

"హాయ్! ఎవరు నువ్వు?" జలజ రోడ్డుమీద ఆగింది.

"నా పేరు ప్రేమకుమార్."

ఆమె నడుస్తూ అడిగింది: "మీకేం కావాలి?"

"మీరు చాలా అందంగా ఉంటారు" అన్నాడు చటుక్కున.

"థాట్ ఇజ్?" ఆమె ఆగింది. ప్రేమకుమార్ గుండె త్వరత్వరగా కొట్టుకుంటున్నది. ఆమె తిరిగి అంది:

"నేను చాలా బ్యూటీఫుల్‌గా ఉన్నాను కదూ? తెల్లగా చందమామ లాంటి మొహం, నల్లని విశాల నేత్రాలు, కెంపు రంగు తీసే పెదాలు, గులాబి వర్ణపు చెక్కిళ్ళు, మిల మిల మెరిసిపోయే పళ్ళు, ఆరోగ్యవంతమైన ఒళ్ళు...నేను చాలా అందంగా ఉన్నాను కదూ?"

ఆమె మళ్ళీ నడుస్తున్నది. టైమ్ బాంబు చేతిలో పెట్టుకున్న వాడిలా ఆమెని అనుసరిస్తున్నాడు.

"మై డియర్, యంగ్‌మాన్! నా అందానికి రహస్యం నీకు తెలుసా? నల్లని నా విశాల నేత్రాలకు కారణం నేను ఎల్లప్పుడూ బి. పి. కంపెనీ వారి కాటుక వాడడమే. వెన్నెల లాంటి నా మొహపు తెల్లదనం బ్యూటీ ఫేస్ పౌడరిది. నా చెక్కిళ్ళపై రోజ్ క్రీమ్ ఉంది. నా పెదాలపై లిప్‌స్టిక్ ఉంది. వేపపుల్ల కంపెనీవారి టూత్‌పేస్టు, బ్రష్ వాడడం వల్ల నా పళ్ళు మిలమిల మెరిసిపోతున్నాయి. ఫాట్ కంపెనీ వారి టానిక్ రోజుకు ఒకటిన్నర చెంచాలు తాగడం వల్ల నేను చాలా ఆరోగ్యంగా, ఆనందంగా ఉన్నాను. అందంగా ఉన్నాను."

ఏం మాట్లాడాలో పాలుపోలేదు కుమార్‌కి.

"మై డియర్, ఫాలోయర్! మీరు ప్రతి రోజూ కంగన్ హాల్స్ ముందు, ఉమెన్స్ కాలేజీ హాస్టల్ వెనకాల, సినిమా హాల్స్‌లో మేడమీద ప్రతిపిల్లని పలకరించి— 'మీరు చాలా అందంగా ఉంటారు. వెరీ సింపుల్. ప్రెటీ...ఫెయిర్...' అంటూ నోరు ఎంత కాలం ఒప్పరిస్తారు? ఎంత కాలం అందాని ఆస్వాదిస్తారు? అనవసరంగా ఎనర్జీని వేస్టు చేస్తున్నారు. మీకో సలహా చెబుతాను—వింటారా?" ఆమె అతని వంక చులాగ్గా చూసింది. వినకేం చేస్తానన్నట్లు చూశాడు కుమార్.

"నా అందానికి కారణం, అసలు రహస్యం మీకు చెప్పాను. మీరుకూడా వెంటనే కంగన్ హాల్‌కి వెళ్ళి కాటుక, బొట్టు, పౌడరు, పేస్టు, గాజులు వగైరాలు కొనుక్కోండి. పదిహేను రోజులు వాడండి. మీకు అందం వస్తుంది. నా కన్నా అందంగా ఉంటారు. మీరిక బయటికి వెళ్ళవలసిన పని లేదు. అమ్మాయిల అందాన్ని చూడవలసిన అవసరం ఉండదు. ప్రతి రోజూ, ప్రతి క్షణం అద్దంలో మీ అందం చూసుకోవచ్చును. మురిసిపోవచ్చును." ఉక్రోషంగా అతను ఆగాడు.

"ఓ... మా కాలేజి వచ్చిందా? థాంక్స్. వస్తాను. బై బై" అంటూ వెళ్ళిపోయిందా పిల్ల.

బిక్కమొహంతో మిగిలాడు కుమార్.

### మూడవది

ప్రియుని వద్దనుంచి సుదీర్ఘమైన ప్రేమలేఖలు, అందులో కవిత్వంతోకూడిన లేఖల్ని ప్రేయసి బాగా హర్షిస్తుందన్న సూత్రప్రకారం ఒక రోజు రాత్రి నాలుగు ఫ్లాస్కుల కాఫీ తాగి, ఆరు సిగరెట్ పాకెట్లు తగలేసి, మూడు దస్తాల తెల్లకాగితాలు చింపేసి, ఇంకు బాటిల్ ఒంపేసి, ఇంటావిడ మెయిన్ స్విచ్ ఆపే వేళకి రెండు నిండు కాగితాల ప్రేమలేఖ తయారుచేశాడు.

ఉదయం ఎనిమిది గంటలకి నిద్రలేచి తాపీగా కాలకృత్యాలు తీర్చుకుని, బాటి పాటలు పాడుతూ గెడ్డం గీయసాగాడు కుమార్.

"ఏమయ్యా! నీకు బుద్ధి, జ్ఞానం ఉందా?" అంటూ గదిలోకి ప్రవేశించాడు ఇంటాయన.


తెల్లబోయి ఆయన వంక చూశాడు కుమార్.

"నాకు కాదయ్యా... నీకు... నీకు బుద్ధి, జ్ఞానం ఉందా?" మళ్ళీ రెట్టించాడు.

కుమార్ విసుగ్గా అన్నాడు: "ఏమిటండి మీ రనేది?"

"ఏదో చదువుకునే కుర్రాడు. మంచివాడు. మంచీ, చెడూ తెలిసిన వాడని అద్దెకిస్తే నువ్వు చేసే నిర్వాక మిదా?"

"ఏమిటండీ మీ రనేది?"





# పట్టువదలని ప్రేమకుమార్

**- మా హనుమంతరావు**

“ఆపవయ్యా ఆగిపోయిన రికార్డు మాటలు. అభం శుభం తెలియని పిల్లకి అయ్యో... అయ్యో... అభం శుభం తెలియని పిల్ల ఆంధ్రప్రభ అడిగిందని ప్రేమ పెట్టి ఇస్తావా?”

కెవ్వున కేక వే. ఉ కుమార్. అతని గెడ్డం తెగింది. ప్రొద్దున్న తాను నిద్ర లేవగానే ఆ పిల్ల తయారయింది.

“ఏమండీ! రాత్రి వారప్రభ తెచ్చారుగా? ఇవ్వండి” అంటూ తాను నిద్ర మత్తులో ఇచ్చిన పత్రికను తీసుకుని వెళ్ళిపోయింది. ప్రేమలేఖ దానిలో పెట్టిన సంగతి మరిచిపోయాడు.

ఇంటాయన పెంకు లెగిరి పోయేట్లు అరుస్తున్నాడు.

“నేను మంచివాణ్ణి కాబట్టి సరిపోయింది. ఇంకోళ్ళయితే ఈ ఇంటిలోనే సమాధి చేసేవారు. ఇంకో ఇరవై నాలుగు గంటల్లో ఖాళీ చెయ్యి. రేపిక్కడున్నావంటే కూలీల్ని పెట్టి నీ సామా

"నీ కెన్ని సార్లు చెప్పాననమ్మా, క్లాసులకి ఎగ్గొట్టే వాళ్ళతోటి, చదువుకోని సన్నాసులతోటి, మొద్దు రాచిప్పలతోటి స్నేహం చేయవద్దని? ఈ పూర్ ఫెలో మన వరండా అద్దె కమ్మీలు లెక్క పెట్టడానికి ఆరు నిమిషాలు తీసుకున్నాడు. క్లాసు వన్ నిమిరిపోతులా ఉన్నాడు."

"కరెక్ట్ డాడీ! ఇతన్ని చూస్తే నాకు లైకింగ్ లేదు, డాడీ! వీళ్ళ ఫాదర్ని చూస్తే జాలేసింది. ఆయనే చాలా విషయాలు చెప్పారు. ఇతనికి ఒక భార్యా, ఇద్దరు పిల్లలూ, డాడీ! వాళ్ళింట్లో ఒక క్షణం ఉండడట. ఎప్పుడూ ఇతరుల కొంపల్లోనే కాలక్షేపం చేస్తాడట. బార్ ముందు బోర్లా పడటం, సినిమా హాల్ క్యూలో లేడీస్ వెనకాల నించో వడం, హోటల్స్‌లో బిల్లు చెల్లించలేక నిప్పు రుబ్బడం ఇతనికి హాబీలు. మొన్న ఆ ముసలాయన ఒకటే గోల—'ఈ బి. ఎ. వాడు అయిపోయిందనిపిస్తే వాడికో ఉద్యోగం ఇప్పించి, తను కృష్ణా రామా అంటూ హాయిగా ఉంటానమ్మా. లేకపోతే ఈ కోడలి ఉసురు తగులుతుందమ్మా. మీ నాన్న ఆర్మీ నుంచి తిరిగి వచ్చారని విన్నాను. మా వాణ్ణి కొంచెం హద్దుల్లో పెట్టమనమ్మా' అంటూ వాపోయాడు. అందుకే నా నోట్స్ ఇతగాడికి ఇచ్చి మనింటికి రప్పించాను" అంటూ రాతి బొమ్మలా నించున్న అతగాడి చేతిలో నోట్సు అందుకుంది జలజ.

"అయితే, ఇతగాణ్ణి దార్లో పెట్టి ఆ ముసలాయన మనస్తాపం తగ్గించాలి. ఆ ఇల్లాలి దాంపత్య జీవితంలో ఆనందం కలిగించాలి. అబ్బాయ్, ఇటు రా! కూర్చో" అన్నాడాయన. కుమార్ ఉలక లేదు. పలకలేదు. కదలలేదు.

"కూర్చోమంటే కుర్చీలో కూర్చోవడం కాదు. గోడకుర్చీ వేయాలి."

"ఇతగాడికి కాళ్ళు, ఒళ్ళు స్వాధీనంలో లేనట్లున్నాయి. ఒక వంద గుంజీలు తీస్తే ..." అంటూ కుమార్ వంక చూస్తూ ఆగింది జలజ. అతగాడి కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

## ఎనిమిదవది

ఆ మరునాడు జలజ కాలేజీకి వెళుతున్నప్పుడు దారిలో కలిశాడు కుమార్. "మీతో కొన్ని విషయాలు సీరియస్‌గా మాట్లాడాలనుకున్నాను" అన్నాడు.

"ఇప్పుడే మాట్లాడతారా? ఈ నడిరోడ్డు మీద?"

"లేదు. కాదు. పార్కుకి వెళదాం, రండి."

"ఓ కే" అంటూ కదిలింది. ఇద్దరు పార్కులో లాన్ మీద కూర్చున్నారు.

కుమార్ అన్నాడు: "నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను."

"ఓల్డు రికార్డు. ఈ మాట చెప్పడానికి ఇన్నింత దూరం తీసుకురావలసిన అవసరం లేదు."

"నేను చాలా సీరియస్‌గా చెబుతున్నాను. నేను ప్రేమిస్తున్నాను."

"ప్రేమించండి — నేను వద్దంటున్నానా? మా అమ్మ పిల్లి పిల్లల్ని ప్రేమిస్తుంది. మా నాన్నకి కుక్క పిల్లలంటే ఇష్టం. నేనుమాత్రం కోతి పిల్లల్ని లైక్ చేస్తాను."

"మీరు చాలా ఈజీగా మాట్లాడుతున్నారు. మిమ్మల్ని చూడకుండ నేను ఉండలేను."

"చూడండి. దానికి నా పెర్మిషన్ ఎందుకు? మీరన్న మాట మా బామ్మ రోజూ అంటూ ఉంటుంది — నిన్ను చూడలేకపోతే నేను బ్రతకలేనే, ఈ అమ్మడూ!" అంటూ దీర్ఘం తీసింది.

"ప్చ్! మీ కెలా చెప్పాలో పాలు పోవడం లేదు. మీరు లేకుండా నా జీవితం లేదు."

"నే నున్నాగా? మీ జీవితం ఉంటుంది."

"నిజంగానా?"


"నిజంకాక ఏమిటయ్యా! దున్నపోతులా నేను కనబడుతోంటే నేను లేకపోవడమేమిటి? నీ జీవితం లేకపోవడమేమిటి? రాత్రి సెకండ్ షో తెలుగు సినిమా చూశారా? సీరియల్ నవల్స్ చదివారా?"

"మీరింక జోక్ చేయకండి. నా ప్రేమ అంగీకరించకపోతే నేను చచ్చిపోతాను."

"ఈ విషయం చెప్పవలసింది నాకు కాదు—పోలీస్ డిపార్టుమెంట్ వారికి. లేకపోతే మీ ఆత్మహత్య వల్ల పోలీస్ స్టేషన్ చుట్టూ మేం తిరగవలసి వస్తుంది."

"మీ రెందుకు?"

"ఎందుకేమిటండీ! నేను జలజను ప్రేమించాను. జలజ లేని నా జీవితం వృథా. అందుకే నేను ఆత్మహత్య చేసు




ఫైబ్రోఫ్లెక్స్ మెత్తలు, దిండ్లు, కుషన్లకు ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్. కోస్టల్ ఫైబర్ ప్రొడక్ట్స్ ప్రై. లిమిటెడ్,
కోస్టల్ ఫైబర్ షో రూం,
3-5-340/డి, నారాయణగుడ, వాటర్ ట్యాంక్ దగ్గర, హైదరాబాద్-9.

కున్నాను. పాటు ఎప్పుడం ప్రశాంత జీవనం. ఈ పరిచయం ఇది నాక్కు, అమ్మగారిక్కూ అంటూ మా నెంట పడి ఉంటారు. అందుకే నేను ముందుగా జాగ్రత్త పడుతున్నాను.''

''నాకు తెలుసు, దక్షిణ్యం లేని బెప్పు.''

''పరిచయాలు, పోటులొస్తే తప్పించాలి. ఈరు నువ్వనక్కరలేదు. అయినా, పోటులు వస్తున్నాయి. నేను చెప్తున్నాను. అయ్యా, ఈ రోజు అమ్మగారు వెనుక పోతున్నారు. ఏ నాయుళ్ళ ప్రేమించకూడదు. అదే నా పెళ్ళి - - అంటూ అందా చెప్పేస్తా''

అంటూ లేచింది జలజ.

''నో నో ...'' అంటూ ఆమె చెయ్యి పట్టుకున్నాడు. అతను ఒక్క పడింది జలజ.

''ఏమయ్యా, ఇది ప్రైవేట్ హౌసా? పబ్లిక్ ప్లేస్సా? ఏమి టీ పరాచికాలు? న్యూసెన్స్! పదండి, స్టేషన్‌కి'' అంటు న్నారు, అప్పుడే అక్కడికి చేరిన పోలీసులు.

ఇద్దరూ ఒకర్ని మొహం ఒకర్ని చూసుకున్నారు.

## తొమ్మిదవది

ఆ రోజు అనుకోకుండా జలజ ఢిల్లీలో కంగన్ హాల్ సెంటర్లో కలుసుకున్న రిక్షలో.

''హాస్, నేను, సిగ్గం ఏమిటి?'' అన్నాడు కుమార్.

''నా బాయ్ ఫ్రెండ్ కోసం వెయిట్ చేస్తున్నాను'' అంది దాని గర్వంగా.

''ఓ!'' అంటూ పెద్ద నిట్టూర్పు విడిచాడు.

''సారీ, మిస్టర్, మీ వెయిటింగ్?''

''మై గర్ల్ ఫ్రెండ్ కోసం వెయిట్ చేస్తున్నాను.''

రెండు నిమిషాల అనంతరం అన్నాడు కుమార్: ''మా ఫ్రెండు రాలేదు. నా ఫ్రెండ్ రాలేదు. కాలం గడిచి పోతున్నది. మనిద్దరం ఫ్రెండ్స్‌గా వుండి ఎక్స్‌ఛేంజ్ చేసుకుందామా?''

''ఓ కే. ఇంతవరకు బాగానే ఉంది.''

అంతలో పక్కనున్న గార్డెన్ మొదట్లో ఉంటున్న పిల్లగాడ దగ్గరున్న కుర్రాడు ''జలజా ... జలజా'' అని పిలవడం వినిపించింది. అంతే. ''హాయ్'' అంటూ జలజ బాగా ఎక్కుపెట్టి వదిలిన బాణంలా వాడివైపుకి పరుగెత్తింది.

కుమార్‌కి ఏం చేయాలో తోచనంత కోపం, ఏడుపు ఒకేసారి వచ్చాయి. అయిదు నిమిషాల అనంతరం ఆ కుర్రాడు, జలజ క్రిందికి దిగి వచ్చారు. కుర్రాడు జలజకి ఇరవై రూపాయల నోటిచ్చాడు. జలజ కంగన్ హాల్లోకి వెళ్ళింది. ఆ కుర్రాడు కిళ్ళీ బంక్ దగ్గర సిగరెట్ తాగుతున్నాడు. కుమార్‌లో రక్తం ఉడికిపోతున్నది. ఉద్రేకం పెల్లుబుకు తున్నది. గబగబా ఆ కుర్రాడి దగ్గరికి వెళ్ళి, ''మీ పేరేమిటి, బాగుందా'' అన్నాడు. ఆ కుర్రాడు కుమార్‌ని ఎగాదిగా చూసి అన్నాడు:

''నాకు బాగానే ఉంది. నేనెప్పుడూ కింగ్ సిగరెట్లనే తాగుతాను. బాగానే ఉంది.''

''సిగరెట్ కాదయ్యా. నువ్వు చేస్తున్న పని బాగుందా అంటా?''

''ఏమిటయ్యా మీరు మాట్లాడేది?'' అన్నాడు కుర్రాడు.

''ఎంతో కాలం నుంచి, అథం బుధం తెలియని పిల్లను తోడ్కొని ఉపయోగించడం, ఇరవై రూపాయలు ఇవ్వడం ... ఎంత బాయ్ ఫ్రెండ్‌వైనా ఇంత నీచంగా...''

అతని మాటలకి అడ్డు వస్తూ, ''ఇక మాట్లాడావంటే పళ్ళు రాల్చేస్తాను'' అన్నాడా కుర్రాడు. కుమార్ ఆ కుర్రాడి మీదికి మీదికి వస్తూ, ''కొడతావా, కొడతావా?'' అన్నాడు. అంతలో జలజ అక్కడికి వస్తూ, ''ఈ గాజులు నాకు బాగున్నాయా, అన్నయ్యా'' అంది. ''బాగా ఉన్నాయమ్మా ... ఎవరో —'' అంటూ కుమార్‌ని గురించి చెప్పాలని వెనక్కి తిరిగి చూశాడు. అక్కడ నుంచి ఎప్పుడో పరారైనాడు కుమార్.

## పదవది

కాలేజి నుంచి ఇంటికి వస్తున్న జలజ కళ్ళు చిట్లించి చూసింది. వైన్ షాపు లోంచి కుమార్ మూడు బాటిల్స్ పట్టుకుని వస్తున్నాడు. ఆమెని చూసి కూడా పలకరించకుండా రిక్షా ఎక్కి, ''పోనియ్'' అన్నాడు. దెబ్బతింది జలజ. ఆమె గుండె గుభేలుమంది. ఆమెకి కాళ్ళు, చేతులు ఆడటం లేదు. గబగబా అతని రూముకి వెళ్ళింది. తలుపులు వేసి ఉన్నాయి. టకటకా తలుపుల్ని బాదింది.

''ఎవరూ?'' మత్తుగా ప్రశ్న.

''జలజని.''

''ఎవరూ?'' తిరిగి ప్రశ్న.

''నీ జలజను. నీ జలజను.''

''జలజ — జలగ — జలజ నా రక్తం పీల్చింది. ఇప్పుడా జలగ రక్తం నేను తాగుతున్నాను.'' లోపలినించి నవ్వు.

జలజ ఆందోళనతో అంది: ''నో ... నో .. మిస్టర్ కుమార్! వాట్ ఈజ్ దిస్? చదువుకునే మంచి కుర్రాళ్ళు చేసే పనేనా ఇది? నో ... నో ... ఇటు వంటి వాళ్ళంటె నాకు అసహ్యం.''

''అసహ్యమైతే వెళ్ళిపో, తల్లి ... నీ కో నమస్కారం.''

''నో ... నో ... మిస్టర్ కుమార్! ఓపెన్ ది డోర్ ఫస్ట్. యువర్ లవ్ హాజ్ కమ్ అండ్ నాకింగ్ ది డోర్.''

''రియల్లీ?'' అంటూ తలుపులు తెరిచి ఠాలి క్రింద పడ్డాడు కుమార్. జలజ పరిహాసస్వరంతో అంది:

''ఏమిటి, కుమా రీ వేషం?''

''నే నెవా ఉంటే నీకేం? నే నెన్ని అవమానాలపాలైనా నీకేం? నువ్వు బాగానే— ఒకరిద్దరి చెంపాలు టానిక్ తాగుతూ బాగానే ఉన్నావుగా?''

''లేను. నువ్వు చెడిపోతే నేను భరించ లేను. నా ఫ్రెండ్ ని చెడిపోతే నేను భరించ లేను.''

''ఏమి అంటున్నావు?''

''నువ్వంటే నా ఇష్టం, కుమార్, నిన్ను ప్రేమిస్తున్నాను.''

''రియల్లీ?'' అంటూ ఒక్కసారి లేచి కూర్చున్నాడు. ఆ తరవాత ఉత్సాహంగా లేచి నిలబడి అన్నాడు: ''ఇంకోసారి చెప్పు, జలజా, చెవులారా వింటాను.'' దెబ్బతిన్న పులిలా మారింది. టేబిల్ మీద ఖాళీ బ్రాందీ సీసాలు ఆమెని వెక్కిరించాయి.

''ఇదంతా కావాలని ఆడిన నాటకం'' అన్నాడు, ఆమె దృష్టిని గమనించిన కుమార్.

''యూ నాటీ బాయ్!'' అంటూ అతని గుండెల మీద తన రెండు గుప్పెట్లతో గుద్దసాగింది. ''యూ సిల్లీ గరల్'' అంటూ ఆమె చేతులు పట్టు కున్నాడు. ★

మీనలోచన

చిత్రం— జగదీష్ ( హైదరాబాదు — 1 )

